కార్మిక వర్గ హక్కుల సాధనకు పోరాడాలి

ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు వామనమూర్తి

విశాలాంధ్ర – విశాఖ : దేశంలో 1920 అక్టోబర్ 31న ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం.. అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) అని, నాటి నుండి నేటి వరకు కార్మికవర్గం, ఉద్యోగులు, ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు జరిపిందని ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు జి.వామనమూర్తి అన్నారు. ఏఐటీయూసీ 104వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం ఆర్టీసీ కాంప్లెక్స్ ఇన్ గేట్ ఆటో స్టాండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తరువాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను ప్రైవేటు బడా కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెడుతున్నాయని మండిపడ్డారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మికుల హక్కులను హరిస్తున్నాయని అన్నారు. ఆటోనే జీవనాధారం చేసుకొని బతుకుతున్న డ్రైవర్లపై ఆర్థిక భారాలు వేస్తూ డీజిల్, పెట్రోల్, నిత్యావసర వస్తువుల ధరలను భారీగా పెంచి ఆటో డ్రైవర్ల కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆటోలపై జరిమానాల పెంచే జీవో నెంబర్ 21, 31 లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 31న మంగళవారం ఉదయం 10 గంటలకి విశాఖ పౌర గ్రంథాలయంలో జరిగే ఏఐటీయూసీ 104వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రావి కృష్ణ, కె.శ్రీను, ఎల్.చంటి, ఒ.ముత్యాలయ్య ఎల్లాజీ, వి.రాజు, ఎన్.జగదీష్, ఎల్.ఆర్. మూర్తి, వై. సత్యనారాయణ, బి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా, అంగన్వాడి కేంద్రాలు ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో – అనకాపల్లి: మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆదివారం ప్రారంభించారు. రేబాక గ్రామంలో 21.80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, కాపుశెట్టివాని పాలెం గ్రామంలో 12 లక్షల రూపాయలతో నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని, వీటిలో చాలా వరకు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలిపించుకుంటే రాష్ట్రం మరింత అభివృద్ధి

చెందుతుందన్నారు. అనకాపల్లిని అందాల నగరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో తాను పనిచేస్తున్నానని అమర్నాథ్ చెప్పారు.

సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం కావాలి: ఎమ్మెల్యే చెట్టి

విశాలాంధ్ర – అరకులోయ: రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అన్నదానిపై శిక్షణ కార్యక్రమాన్ని అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ఏర్పాటు చేశారు. ఆదివారం పాడేరు తమ క్యాంపస్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి వైసీపీ పార్టీ మండల అధ్యక్షులు, వైసీపీ పార్టీ కన్వీనర్లు నియోజకవర్గ పరిధిలోని వైసిపి పార్టీ ప్రజాప్రతినిధులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ గెలుపే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా మరో ప్రచార కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత స్థాయిలో భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. గత రెండున్నరేళ్లుగా గడప గడపకు మన ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలను గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాలపై అవగాహన పరిచినట్లు ఆయన తెలిపారు. మన అధికార పార్టీ మొదటి సారిగా పార్టీ యంత్రాంగంతో వై ఏపీ నీడ్స్ జగన్ క్యాంపెయిన్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అరుకు నియో జకవర్గ పరిధిలోని ఆరు మండలాల పలు జడ్పిటిసిలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మండల అధ్యక్షులు, కన్వీనర్లు, వైసిపి పార్టీ నాయకులు, వివిధ శాఖల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

బిర్సాముండా జయంతిని జయప్రదం చేయాలి

విశాలాంధ్ర – పెదబయలు: నవంబర్ 14, 15వ తేదీల్లో పాడేరులో జరగబోయే బిర్సా ముండా 149వ జయంతి వేడుకలకు పెద్ద సంఖ్యలో గిరి జనులు హాజరుకావాలని ఆదివాసి జేఏసీ రాష్ట్ర సభ్యుడు మర్రిచెట్టు పోతురాజు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద బిర్సాముండా 149వ జయంతి వేడుకల గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముక్కి శేషాద్రి, గిరిజన సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు మర్రిచెట్టు అప్పారావు, డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలాసి తిరుపతిరావు, భీముని రాంబాబు, సాగిని లక్ష్మీనారాయణ, సికరి స్వామి, కోరవంగి సింహాచలం, మర్రిచెట్టు వెంకటేశ్వర్లు, నాయుడు, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

ముంచింగిపుట్టు: అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో నవంబర్ 14, 15 తేదీలలో జరిగే భగవాన్ బిర్సా ముండా 149వ జయంతి వేడుకలను అన్ని వర్గాల వారు పాల్గొని విజయవంతం చేయాలని భారత గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ముక్కి శేషాద్రి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద మండల ఏపీ జేఏసీ నాయకులతో కలిసి ఆదివారం ఆయన గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ముక్కి శేషాద్రి మాట్లాడుతూ ఆదివాసి హక్కుల పోరాట యోధుడు, జానపద కథనాయకుడు భగవాన్ బిర్సా ముండా 149వ జయంతి వేడుకలను పాడేరు కేంద్రంలో రెండు రోజులపాటు జాతీయ స్థాయిలో జరగనున్నాయని, పాడేరు కేంద్రంలో నిర్వహించే ఈ వేడుకలు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3:30 గంటల వరకు ఐదవ షెడ్యూల్డ్ అధికారాల అమలు, ఉమ్మడి పౌర స్మృతి, నూతన అటవీ సంరక్షణ చట్టం, జన గణనలో ఆదివాసులకు ప్రత్యేక కాలం, ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం వంటి అంశాలతో పాటు జీవో నెంబర్ 3, 1/70 చట్టం, భూ బదలాయింపు నియంత్రణ చట్టం వంటి అంశాలపై సుదీర్ఘ చర్చలు జరుగనున్నాయన్నారు. అలాగే సాయంత్రం ఐదున్నర గంటల నుండి రాత్రి 9 గంటల వరకు సాంస్కృతిక కళా ప్రదర్శనలు నిర్వహించ బడతాయని అన్నారు. అందుకు అన్ని వర్గాల వారు ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి.రాంబాబు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎస్.జి.దొర, ఆదివాసి ఉద్యమ జెఏసి నాయకులు ముక్కి రామకృష్ణ, వి.రవికుమార్, టి.రామన్న, రేయల రామకృష్ణ, యం.యం.శ్రీను, నర్సింగి పడాల్, గోవింద్, మండల జెఏసి నేతలు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల సంస్మరణార్థం పోలీసు బ్యాండ్

విశాలాంధ్ర బ్యూరో – అనకాపల్లి: జిల్లా ప్రధాన కేంద్రంలో నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద పోలీసు అమరవీరుల వారోత్సవాల ముగింపును పురస్కరించుకుని అనకాపల్లి జిల్లా పోలీసులు ఆదివారం పోలీస్ బ్యాండ్ నిర్వహించారు. దేశభక్తి పాటలు, వీనుల విందైన సంగీతాన్ని వినిపించారు. ప్రజలు ఆస్వాదించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అనకాపల్లి టౌన్ ఎస్సై సింహాచలం మాట్లాడుతూ విధి నిర్వహణలో అమరులైన పోలీసుల సేవలను కొనియాడారు. వారి త్యాగాలను స్మరిస్తూ, ప్రతి ఏటా పోలీసు అమరవీరుల వారోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎంతో మంది పోలీసులు అమరులయ్యారన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలంటూ, అమరులైన పోలీసులకు జోహార్లు అర్పించారు. పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణే ధ్యేయం

విశాలాంధ్ర – కూర్మన్నపాలెం: స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు ఎంతటి త్యాగాలకైనా సిద్ధమని కూర్మన్నపాలెం శిష్టకరణాల అసోసియేషన్ కార్యదర్శి డి. సత్యారావు అన్నారు. ఉక్కు ఉద్యమం వెయ్యి రోజులకు చేరుకుంటున్న క్రమంలో నవంబరు 8న చేపట్టనున్న ఉద్యమంలో పాల్గొనాలని పేర్కొంటూ కూర్మన్నపాలెంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాంట్ కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు ఇంకా పూర్తి స్థాయిలో ఉపాధి లభించలేదని, వీరికి ఉపాధి కల్పించి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పీఎస్ గోపాల్, ప్రతినిధులు కె.రవీంద్ర, గర్భం నాగేశ్వరరావు, డబ్బీరు గురునాధరావు, డి.కృష్ణారావు, మానాపురం శ్రీనివాస పట్నాయక్, శేఖరమంత్రి వరలక్ష్మి, రామచంద్రరావు, ప్రసాదరావు, వెంకటేశ్వరరావు, గోపాలకృష్ణ, బీవీ ఎం.కృష్ణ పాల్గొన్నారు.

ఏయూలో పనుల ప్రగతిపై సమీక్ష

విశాలాంధ్ర – విశాఖ సిటీ: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో త్వరలో నాక్ కమిటీ పర్యటన నేపథ్యంలో వర్సిటీలో జరుగుతున్న పనుల ప్రగతిపై రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ ఆదివారం సమీక్షించారు. వివిధ విభాగాల అధికారులతో పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. రానున్న రెండు రోజుల్లో జరగాల్సిన పనులపై అధికారులకు పలు సూచనలు చేసారు. నాక్ కమిటీ పర్యటన ప్రతిష్టాత్మకంగా తీసుకుని పనులు చేవడుతున్న అధికారులు ఆదివారం సైతం పూర్తి స్థాయిలో పనిచేసారు.

అన్ని విభాగాలను భాగస్వామ్యం చేస్తూ సమన్వయంతో పనిచేయాలని రిజిస్ట్రార్ ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో ఆచార్య కె.రమా సుధ, ఆచార్య ఏ.కె.ఎం పవార్, ఆచార్య విజయ మోహన్, ఎన్.ఎం యుగంధర్, ఎస్.హరనాథ్, కె.సీతా మాణిక్యం, సాల్మన్ బెన్నీ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభం ఏర్పాటు

విశాలాంధ్ర – యస్.రాయ వరం: మండలంలోని జెవి పాలెం గ్రామ పంచాయతీ పరిధిలో జంగులూరు గ్రామంలోని విద్యుత్ స్తంభం కూలిపోయిన కథనంపై అధికారులు స్పందించారు. ఆదివారం పత్రికలో వచ్చిన కథనంపై విద్యుత్ అధికారులు స్పందించి పడిపోయిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి కొత్తది ఏర్పాటు చేశారు. దీంతో ఇంటి యజమాని హర్షం వ్యక్తం చేశారు.

గ్రంథాలయ సంస్థకు భూమిని అప్పగించాలి

సీఎంకు ఈఏఎస్ శర్మ లేఖ

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: నగరంలోని మహారాణి పేటలో కొన్ని సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం ప్రజల అవసరాలు దృష్టిలో పెట్టుకుని ఒక ఎకరానికి పైగా ప్రభుత్వ భూమిని విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థకు ఇచ్చిందని, తర్వాత వచ్చిన ప్రభుత్వాలు చట్టవిరుద్ధంగా ఆ భూమిని ఒక ప్రైవేటు కంపెనీకి ధారాదత్తం చేశా యని ఆ భూమిని గ్రంథాలయ సంస్థకు ఇవ్వాలని కోరుతూ ఈఏఎస్ శర్మ సీఎం జగన్‌కు లేఖ రాశారు. ఆ భూమిని జిల్లా గ్రంథాలయ సంస్థకు వెనక్కు ఇవ్వకుండా, ప్రభుత్వం సీఆర్‌పీఎఫ్‌కు బదలాయించడం జరిగిందని, పట్టు వదలకుండా విశాఖ ప్రజలు ఆ నిర్ణ యాన్ని కూడా ఎట్టకేలకు రద్దు చేయిం చారని, కాని ఈరోజు వరకు, ప్రభుత్వం, స్థానిక అధికారులు, ప్రజల పట్ల ఉదాసీనత చూపిస్తూ, ఆ భూమిని గ్రంథాలయ సంస్థకు భౌతికంగా ఇవ్వకపోవడం బాధాకర మన్నారు. ప్రజల కోసం, ముఖ్యంగా విశాఖ యువత కోసం ఇటువంటి గ్రంథా లయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ప్రస్తుతం విశాఖ జిల్లా గ్రంథాలయం ఒక సినిమా హాలు పక్కన, ప్రైవేట్ వ్యక్తికి చెందిన బిల్డింగ్‌లో అద్దెకు ఉందని, ఆ బిల్డింగ్‌లో పుస్తకాల కోసం, గ్రంథాలయానికి వచ్చిన ప్రజల కోసం, కావలిసినంత బాగా లేక పోవడమే కాకుండా, బిల్డింగ్ శిధిలమై, పడిపోయే స్థితిలో ఉండడం, స్థానిక అధికారులకు తెలిసినా, ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. గ్రంథాలయానికి కేటాయించిన భూమిలో, అవసరానికి తగిన గ్రంథాలయ భవనాన్ని కట్టడానికి కావలసిన నిధులు ఆ సంస్థకు సమృద్ధిగా ఉన్నాయని, అయినా, ప్రభుత్వం నిర్లక్ష్యం వలన, ఇంతవరకు ఆ భూమిని భౌతికంగా స్వాధీనం చేసుకునే అవకాశం జిల్లా గ్రంథాలయ సంస్థకు కలగలేదన్నారు. విశాఖ ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని భూమిని గ్రంథాలయ సంస్థకు భౌతికంగా బదలాయించాలని లేఖలో కోరారు.

వైసీపీ సంక్షేమ పాలనను ప్రజలకు వివరించాలి

విశాలాంధ్ర – పరవాడ: రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభించేలా విస్తృత ప్రచారం చేపట్టాలని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వెన్నెలపాలెం కళ్యాణ మండపంలో ఆదివారం గ్రామ వాలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లతో నిర్వహించిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే దానిపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తోన్న సంక్షేమ ఫలాల గురించి పూర్తి స్థాయిలో వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, పార్టీ రాష్ట్ర సీఈసీ సభ్యుడు పైలా శ్రీనివాసరావు, నియోజకవర్గం ఇన్చార్జి అన్నంరెడ్డి అదీప్ రాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు, నాయకులు కూండ్రపు సీతా రామయ్య, బురద రాజు, బొద్దపు చిన్నారావు, బొంది ఆచ్చిబాబు, గొర్లి ఎరుకునాయుడు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ఉచిత న్యాయ సహాయం

అడిషనల్ జిల్లా జడ్జి రత్నకుమార్

విశాలాంధ్ర – కే.కోటపాడు: అర్హులైన పేదలకు ఉచిత న్యాయ సహాయం అందజేయనున్నట్లు చోడవరం 9వ అడిషనల్ జిల్లా జడ్జి కె.రత్నకుమార్ తెలిపారు. మండలంలోని కేకే అగ్రహారంలో ఏర్పాటు చేసిన న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలతో పాటు ఏడాదికి మూడు లక్షల లోపు ఆదాయం ఉన్నవారు ఈ అవకాశాన్ని వినియోగించు కోవచ్చన్నారు. మండల లీగల్ సర్వీసెస్ అథార్టీని సంప్రదిస్తే ఇరువర్గాల అంగీకారంతో కోర్టులో పెండింగ్లో ఉన్న కేసులకు పరిష్కారం లభిస్తుందన్నారు.

ఇటీవల కాలంగా ఎక్కువగా బాల్యవివాహాలు గ్రామస్థాయిలోనే జరుగుతున్నాయని, బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, వారి తల్లిదండ్రులకు గ్రామ పెద్దలు కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి బాల్యవివాహాలను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఆర్డీవో చిన్నికృష్ణ, అడిషనల్ జడ్జి జి.స్వర్ణ, సివిల్ జడ్జి ఎస్.అరుణ, చోడవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే.డేవిడ్, ఎంపీడీవో కే.శచిదేవి, డిప్యూటీ తహశీల్దార్ రమేష్ బాబు, ఎస్ఐ ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో పర్యటించనున్న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్: ఈ నెల 30న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ విశాఖపట్నం రానుందని జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున ఒక ప్రకటనలో తెలిపారు. 31వ తేదీన వ్యాపార, వాణిజ్య అంశాలపై వివిధ బ్యాంకుల ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలతో కమిటీ సభ్యులు సమావేశం కానున్నారని తెలిపారు. ఆ రోజు ఉదయం స్థానిక పారిశ్రామిక సంస్థలు ప్రతి నిధులు, ఎం.ఎస్.ఎం.ఈ. ఔత్సాహిక వేత్తలు, ఇతర వర్గాలతో పార్లమెంటరీ కమిటీ సభ్యులు సమావేశం కానున్నారని వివిధ అంశాలపై సమీక్ష చేయనున్నారని పేర్కొన్నారు. యు.బి.ఐ. నోడల్ ఏజెన్సీలుగా వ్యవహ రించనున్నాయని వెల్లడించారు. అన్ని శాఖలతో సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సీహెచ్ గణపతికి సూచిస్తూ వారిని నోడల్ అధికారిగా నియమించారు.

శాశ్వత వాహన పార్కింగ్‌కు స్థల పరిశీలన

విశాలాంధ్ర – సింహాచలం: ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి కొండపై వాహనాల శ్వాశ్వత పార్కింగ్ పరిష్కార నిమిత్తం ఆదివారం కార్యనిర్వహణాధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, ఇంజనీరింగ్ విభాగం అధికారులు బృందంతో స్థల పరిశీలన చేశారు. వార్షిక, మాస, పక్ష ఉత్సవాలతో పాటు నిత్యం సింహాద్రినాధుని దర్శించేందుకు వాహనాలపై వచ్చే భక్తుల సంఖ్య పెరిగింది. సింహాచలం కొండపై పార్కింగ్ సమస్య పెద్ద తలనొప్పిగా తయారైంది. రానున్న రోజుల్లో సమస్య మరింత జటిలం కాకుండా ఉండాలనే ఉద్దేశంతో నిత్యాన్నదానం భవనం వెనుక, గజపతిసత్రం వెనుక కార్లు, జీపులు, బస్సులు తదితర వాహనాలు పార్కింగ్ చేసేందుకు అనువుగా

ఉంటుందని ఇంజినీరింగ్ అధికారి ఈఈ శ్రీనివాసరాజు బృందం ఈఓకు సూచనలు చేశారు. అందుకు ఈఓ సంబంధిత ప్రాంతాల్లో మార్కింగ్ చేయాలని ఆదేశించారు.

సముద్ర తీరంలో బాబుతో నేను

విశాలాంధ్ర – పాయకరావుపేట: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మండలంలోని రాజవరం శివారు గజపతినగరం సముద్రతీరంలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెల రాజబాబు, తుని, పాయకరావుపేట భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు మజ్జూరి నారాయణరావు ఆధ్వర్యంలో నిరసన, బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గంగాదేవికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవవరపు ఆనంద్‌కుమార్, కలిగట్ల శ్రీను, సుంకర సూరిబాబు, గొల్లపల్లి నాగు, భజంత్రీల శివ, పడాల కోటి, శివకోటి గణేష్, చొక్కా శ్రీను, ముత్తి జగదీష్, వి.రమణ, రామకృష్ణ, జి.భూలోకం, వి.అప్పలరాజు, ఎం.గోపి, డి.శ్రీనివాస్, పలువురు మహిళలు పాల్గొన్నారు.

ప్రి రిపబ్లిక్ డే పరేడ్ శిక్షణకు ఎంపికైన ఏయూ విద్యార్థులు

విశాలాంధ్ర – విశాఖ సిటీ: ప్రి రిపబ్లిక్‌డే పరేడ్‌కు ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిధిలోని జాతీయ సేవ పథకం(ఎన్ఎస్ఎస్) నుంచి ఐదుగురు వలంటీర్లు ఎంపికయ్యారు. వీరిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. ఏయూ అనుబంధ కళాశాలకు చెందిన అశ్రీన మీర్జా మహమ్మద్, కె.రచన, కె.కేధ శ్రీ, పి.హేమలత, ఎస్.కళ్యాణిలు నవంబర్ 1 నుంచి 10వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్‌లోని కె.ఎల్ యూనివర్సిటీలో జరిగే ప్రత్యేక శిక్షణ శిబిరంలో పాల్గొంటారు. జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా జరిగే ఇటువంటి కార్యక్ర మాలకు ఎంపిక కావడం పట్ల వీసీ సతోషం వ్యక్తం చేశారు. విద్యార్థినులను అభినందించారు. కార్యక్రమంలో కె.ఎల్ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య పార్థసారధి వర్మ, ఏయూ ఎన్.ఎస్.ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు అండగా ఎంవీఆర్ ట్రస్ట్

విశాలాంధ్ర – గొలుగొండ: అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం గుండు పాల గ్రామంలో ఇటీవల గ్యాస్ సిలిండర్ పేలి పూర్తిగా నిరాశ్రయులైన వారికి ఎంవీఆర్ ట్రస్టు నిత్యావసర సరుకులు అందించినట్లు నర్సీపట్నం నియోజక వర్గం ఇన్చార్జ్ నానాజీ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో ఎక్కడైనా ప్రజలకు నష్టం వాటిల్లితే అక్కడ ఎంవీఆర్ సంస్థ ద్వారా ఆదుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సతీష్, కుమార్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి దురదృష్టకరం

విశాలాంధ్ర – ఆనందపురం: విధి నిర్వహణలో ఎంతో జాగ్రత్తగా విధులను సక్రమంగా నిర్వర్తించి ఏపీఎస్ ఆర్టీసీ విధుల్లో ఉన్న డ్రైవర్‌ను కొందరు దుండగులు దాడి చేసి గాయపర్చడం దుర్మార్గపు చర్యని ఆనందపురం మండలం జనసేన నాయకులు మజ్జి శ్రీను తెలిపారు. కావలిలో ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేసిన సంగతి తెలిసిందే. ఆర్టీసీ డ్రైవర్లు తమ కుటుంబ సభ్యులను వదిలిపెట్టి మూడు నాలుగు రోజులు డ్యూటీ చేసి తిరిగి ఇళ్లకు చేరుతారని, ఇంటికి వచ్చేంతవరకు కుటుంబ సభ్యులు భయంతోనే ఉంటారని అటువంటి డ్రైవర్లపై దాడులు తగదన్నారు. ఉద్యోగిపై దాడి చేసిన వ్యక్తులను అరెస్ట్ చేసి వెంటనే శిక్షించి డ్రైవర్‌కి న్యాయం చేయాలని శ్రీను కోరారు.

అనకాపల్లి నియోజకవర్గ ప్రతినిధిగా శ్రీధర్ రాజు

విశాలాంధ్ర – కశింకోట: అనకాపల్లి నియోజకవర్గ ప్రతినిధిగా కశింకోట జెడ్పీటీసీ దంతులూరి శ్రీధర్ రాజును పార్టీ అధిష్టానం నియమించింది. శ్రీధర్ రాజు పేరును రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సూచించారు. రానున్న ఎన్నికలకు సంబంధించి ఓటర్ల సవరణ, ఎన్నికల నిర్వహణ ప్రక్రియ నిమిత్తం శ్రీధర్ రాజును నియమించింది. అత్యంత కీలకమైన, బాధ్యతాయుతమైన పదవి శ్రీధర్ రాజుకు దక్కడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. కాగా ఈనెల 31వ తేదీన తాడేపల్లిలో 175 నియోజకవర్గాల ప్రతినిధులకు జరిగే శిక్షణ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా శ్రీధర్ రాజుకు అధిష్టానం ఆహ్వానం పంపింది.

అదుపులో ఇద్దరు నిందితులు

విశాలాంధ్ర – మల్కాపురం: స్థానిక అచ్చంనాయుడు తోట ప్రాంతంలో దొంగతనం కేసులో మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామని క్రైమ్ పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే అచ్చెన్నాయుడు తోట టిడ్కో గృహాల వద్ద శ్రీహరిపురం ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులు 10 కేజీల అల్యూమినియం ప్లేట్లను దొంగిలిస్తుండగా పోలీసులు పట్టుకోవడం జరిగిందని, వీరిని మల్కాపురం పోలీస్ స్టేషన్‌కు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తాండవనదిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం



విశాలాంధ్ర – పాయకరావుపేట: తాండవనదిలో రైల్వే వంతెన వద్ద గుర్తు తెలియని మృత దేహాన్ని పోలీసులు కను గొన్నారు. విఆర్వో వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాండవనదిలో ఉన్న మృతదేహాన్ని బయటకు తీశారు. మృతదేహం గుర్తు పట్టేందుకు వీలు లేకుండా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నలుపు రంగు బనియన్, నలుపు రంగు జీన్ ఫ్యాంటు ధరించి ఉన్నట్లు తెలిపారు. జేబులో రూ.670 నగదు ఉన్నట్లు తెలిపారు. మృతదేహం వద్ద ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో నక్కపల్లి మార్చురీకి తరలించారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం రైల్వే పోలీసులకు సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు.

బీసీ కాలనీ ఏ పంచాయతీలోకి వస్తుంది....?

అయోమయంలో ప్రజలు

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: మండలంలోని వడ్డిగూడెం పంచాయతీలో గల బిసి కాలనీ వడ్డిగూడెం పంచాయతీలోకి వస్తుందా లేక రేఖ పల్లి పంచాయతీలోకి వస్తుందా అనే సందిగ్ధంలో ప్రజలు ఉన్నారు. అధికారులు ఎవరూ పట్టించుకో వడంలేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వడ్డిగూడెం పంచాయతీలో ఉన్నా వీఆర్ పురం సర్వే జరిగి నోటిఫికేషన్ వచ్చింది. అయినా అదే పంచాయతీలో ఉన్న బీసీ కాలనీని మాత్రం పక్కన పెట్టారు. బీసీ కాలనీ వడ్డిగూడెం పంచాయతీ కాదా, అక్కడ నుండి వరదలు కారణంగా వచ్చిన వారే అప్పటి నుండి ఇప్పటివరకు వడ్డిగూడెం పంచాయతీలోనే ఉంటూ ఆ పంచాయతీలోనే పన్నులు కడుతున్నామన్నారు. అలాంటి మాకు ఎందుకు అన్యాయం చేస్తున్నారంటూ ప్రశ్నిస్తున్నారు. బీసీ కాలనీ ఏ పంచాయతీలో వుందో అధికారులు చెప్పడం లేదన్నారు. బీసీ కాలనీ ప్రజలకు పోలవరం సర్వే జరపాలని, తమకు ప్యాకేజీ రాకపోతే నిరాహార దీక్షలు తప్పవన్నారు. ఎన్నికల్లో ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, వార్డు మెంబర్స్ మా బీసీ కాలనీ నుండే వడ్డిగూడెం పంచాయతీలో పోటీ చేసి గెలిచారని, అలాంటి మా గ్రామాన్ని రేఖపల్లి పంచాయతీ అని అంటున్నారని ఓట్లు వేసేది లేదని అన్నారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఏర్పాటు

విశాలాంధ్ర - పెదబయలు: మండల కేంద్రంలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు గండేరు మాధవరావు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎంపీపీ స్కూల్ ఆవరణలో యూటీఎఫ్ మండల మహాసభ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి కమల కుమారి, కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు.

గత సంవత్సర కాలంగా జిల్లాలో, మండలంలో ఉపాధ్యాయుల సమస్యలతో పాటు ప్రజా సమస్యల పట్ల సామాజిక బాధ్యతతో యుటిఎఫ్ మండల కమిటీ చేపట్టిన వివిధ కార్యక్రమాలను, పోరాటాలను తెలియ జేశారు. అనంతరం పెదబయలు మండల యుటిఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు.

ఎన్నికల పరిశీలకులుగా యూటీ ఎఫ్ జిల్లా కార్యదర్శులు కిల్లో రఘునాథ్, మొశ్యా ధర్మారావుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా మండల కమిటీని ఎన్నుకున్నారు. నూతన మండల కార్యవర్గ గౌరవాధ్యక్షులుగా బొంజుబాబు, అధ్యక్షులుగా గల్లెల సతీష్ కుమార్, సహాధ్యక్షులు బత్తిరి కమలకుమారి, గండేరు మాధవరావు, ప్రధాన కార్యదర్శిగా కిల్లో ఆనంద్, కోశాధికారిగా ఎ.కోటి, కార్యదర్శులుగా నిక్కుల శీనుబాబు, కొర్రా వెంకటేశ్, ఆడిట్ కమిటీ జి.బాబూరావు, సుబొర్థ, జిల్లా కౌన్సిలర్స్‌గా జె.సత్యనారాయణ, గల్లెల ప్రసాద్, మహిళా కన్వీనర్‌గా బాలా కుమారి, మెంబర్స్ యస్.లక్ష్మి, జి.లక్ష్మిలు ఎన్నికయ్యారు.

ఘనంగా వాసవి క్లబ్ సదస్సు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆంధ్రా యూనివర్సిటీలోని డా.వై.వి.ఎస్. మూర్తి ఆడిటోరియంలో 24వ వార్షిక జిల్లా సదస్సు (శివ శక్తీ) జరిగింది. సదస్సును కందుల నళినిదేవి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభం అయింది. ఈ సదస్సుకు ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు ఆర్.రవిచంద్రన్ ముఖ్య అతిథిగా హాజరు కాగా వాసవి క్లబ్ అంతర్జాతీయ పరిశీలకులు నాగభూషణం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్.రవిచంద్రన్ మాట్లాడుతూ 11మందితో ప్రారంభమైన వాసవి క్లబ్ నేడు లక్ష మందికి చేరుకుందన్నారు. దేశ విదేశాలల్లో రెండు వేలకు పైగా క్లబ్స్‌తో పురోగతి దశలో ముందుకు సాగుతుందన్నారు. ఇండిపెండెంట్ కార్పొరేటర్‌గా విజయం సాధించిన కందుల నాగరాజు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాక్షించారు. వాసవి క్లబ్ గవర్నర్ డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ గత 30 ఏళ్ళు నుంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నట్టు వివరించారు. 30 ఏళ్ళు నుంచి రాజకీయాల్లో వున్నా కుళ్లు రాజకీయాలు అంటే తెలియవని ప్రజలకు సేవ చేయాలన్నదే తన తపన అని చెప్పారు. పరమ శివుని ఆశీస్సులతో 30 ఏళ్ళు నుంచి సేవ చేస్తున్న అంటే తన కుటుంబ సభ్యులు అందిస్తున్న సహకారంమేనన్నారు. ఈ సందర్భంగా 2024 కు వాసవి క్లబ్ జిల్లా నూతన గవర్నర్ గుప్తా నియామకాన్ని ఘనంగా చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి కె.మోహన లక్ష్మి (కీర్తన), రీజియన్ ఛైర్‌పర్సన్‌లు డా.పి.వి.ఎస్.ఎన్.వి.సాంబ మూర్తి, వరిగల వి.ఆర్.మూర్తి (పాండు), మామిడి శివ రామ కృష్ణ, చెక్క బంగారు రాజు, కాన్ఫరెన్స్ ఛైర్ పర్సన్ కమల, కాన్ఫరెన్స్ కో-ఛైర్ పర్సన్, మానేపల్లి సుగుణ కుమార్ సుగ్గు శివ కుమార్, అడ్డగళ్ల సునీతా దేవి తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 1న "తెలుగువీర లేవరా" ఆడియో విడుదల

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా నవంబర్ ఒకటో తేదీన "తెలుగువీర లేవరా" పేరుతో ఒక ఆడియోను విడుదల చేయబోతున్నట్టు తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ప్రకటించారు. ఇదే విషయమై ఆదివారం ఆయన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తో రామ్ భేటీ. ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా "తెలుగు వీర లేవరా" ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. తెలుగు ప్రజలు కదలాలి, ప్రజాస్వామ్య పద్ధతిలో యువత పోరాడాలి, నిజం గెలవాలి.. అనే సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా తెలుగువీర లేవరా ఆడియోని ఆవిష్కరించబోతున్నట్టు పేర్కొన్నారు. ఎటువంటి తప్పు చేయని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను 51 రోజులుగా జైలులో నిర్బంధించడం ప్రజాస్వామ్యానికే విరుద్ధమన్నారు. చంద్రబాబు కు వ్యతిరేకంగా ఇప్పటివరకు కనీసం ఒక్క సాక్ష్యాన్ని కూడా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చూపలేకపోయిందని ప్రస్తావించారు. చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి ఏమిటో.. తెలుగు రాష్ట్రాలు భారతదేశంలో పాటు ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు చెబుతారన్నారు. అటువంటి వ్యక్తిని జైల్లో నిర్బంధించి వైయస్ జగన్ తన సైకోయిజాన్ని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు.

ఏకేసీ కాలనీలో మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర - మల్కాపురం: 40వ వార్డ్ మల్కాపురం ఏ.కే.సి కాలనీలో గీతం మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గీతం మెడికల్ కాలేజీ యొక్క వైద్య సేవలను అభినందించారు. చర్మ సంబంధ వ్యాధులు సంబంధించి డెర్మటాలజిస్ట్, కంటి, డెంటల్, ఎముకలుకు సంబంధించి ఆర్తో డాక్టర్లు, చిన్నపిల్లలు వ్యాధులకు సంబంధించి పీడియాట్రిషన్స్, జనరల్ ఫిజీషియన్ వారి సేవలను స్థానిక ప్రజలు వైద్యసేవలని సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 40వ వార్డ్ టీడీపీ కార్పొరేటర్ గల్లా చిన్న, వార్డ్ అధ్యక్షుడు ఆర్ఆర్ రాజు, 61వ వార్డు అధ్యక్షులు మజ్జి సోమేశ్, రామారావు నూకరాజు, సురేష్, మనోహర్, కోన శేఖర్, సాగర్, నాని, అప్పలరాజు, గొంతుల వెంకట్, గీతం యూనివర్సిటీ వైద్య సిబ్బంది నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమెజాన్ డాట్ ఇన్‌లో దంతేరాస్ స్టోర్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: అమెజాన్ డాట్ ఇన్‌లో 'ధంతేరాస్ స్టోర్.'తో సంవత్సరంలోని అత్యంత సంపన్నమైన సమయంలోకి మిమ్మల్ని స్వాగతిస్తున్నాం. వినియోగదారులు ఇక్కడ బంగారం మరియు వెండి నాణేలు, పండుగ ఆభరణాలు, పూజా వస్తువులు, కిరాణా సరుకులు మరియు గృహావసర వస్తువులు, గృహాలంకరణ వస్తువులు, ఎలక్ట్రానిక్స్, భారీ పరిమాణంలోని ఉపకరణాలు, స్మార్ట్‌ఫోన్లు, ఉపకరణాలు, డిజిటల్ బంగారంతో సహా, మరిన్ని ఎంపికల నుండి ప్రత్యేకంగా ఏర్చికూర్చిన ఉత్పత్తుల విస్తృత ఎంపిక నుండి ఎంచుకోవచ్చు. కెంట్ హెల్త్ కేర్ ప్రాడక్ట్స్ నుండి మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నుండి ఆభరణాలు, గివా, చంద్ర, , జెయా బై కుందన్, గాడ్జిల్, మెలోరా, సోనీ టీవీతో సహా, మరెన్నో ప్రముఖ బ్రాండ్‌ల నుండి కూడా వినియోగదారులు ఎంచుకోవచ్చు. అమెజాన్ డాట్ ఇన్ లో దంతే రాస్ లో విభిన్న ఉత్పత్తులు ఉన్నాయని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు.

ముగిసిన రాష్ట్ర గవర్నర్ పర్యటన

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: విశాఖ జిల్లాలో ఆంధ్రా వైద్య కళాశాల శతాబ్ది వేడుకల్లో పాల్గొనేందుకు ఈనెల 27న రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ జిల్లాకు విచ్చేసిన సంగతి విదితమే. ఆదివారంతో పర్యటన ముగియడంతో విమానాశ్రయంలో ఆదివారం సాయంత్రం ఆయనకు అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, ప్రత్యేక ఉప కలెక్టర్ వెంకటేశ్వర్లు, రెవిన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, పోలీస్, ఎయిర్ పోర్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నియంతృత్వ వైసీపీ పాలనకు

ఓటుతో గుణపాఠం చెబుదాం

విశాలాంధ్ర - చింతపల్లి: రాష్ట్రంలో వైకాపా నిరంకుశ, నియంతృత్వ పాలనతో విసిగిపోయిన ప్రజలు రాబోవు సార్వత్రిక ఎన్నికలలో ఆ పార్టీకి ఓటుతో గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెదేపా అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి అన్నారు. ఆ పార్టీ మహిళా నాయకురాళ్లతో కలిసి చింతపల్లిలో ఆమె 'బాటుతో నేను" కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జైలులో తన ప్రాణాలకు ముప్పు ఉందని చంద్రబాబు నాయుడు స్వయంగా న్యాయమూర్తికి రాతపూర్వకంగా తెలిపార న్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు పరితపించిన చంద్రబాబు ఆరోగ్యం, భద్రత గురించి ప్రభుత్వం పట్టించు కోవడంలేదని, దీన్ని బట్టి చూస్తే వైకాపా కక్షపూరిత ద్వారానే అర్థమ వుతుందన్నారు. జరుగుతున్న పరిణామాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన అంతం చేసేందుకు తెదేపా, జనసేన పార్టీల ఐక్యత రాబోవు సార్వత్రిక ఎన్నికలలో సత్ఫలితాలు సాధిస్తాయన్నారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా సేవలందించిన 73 ఏళ్ల వ్యక్తిని నిరాధారమైన ఆరోపణలతో గడచిన 50 రోజులుగా ఆధారాలు చూడకుండా రిమాండ్ ఖైదీగా ఉంచి ఇబ్బంది పెట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు. రాబోవు ఎన్నికలలో వైకాపాకు పరాభవం తప్పదని ఆమె జోష్యం చెప్పారు. ఇదే క్రమంలో పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ఈరోజు ఏడు గంటలకు కళ్ళు తెరిపిద్దాం అనే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు బేతా నూకరత్నం, పెద్దలక్ష్మి, దూగబోయిన లక్ష్మి,, కాసులమ్మ తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: చంద్రబాబు నాయుడు అరెస్ట్‌ను నిరసిస్తూ నారా భువనేశ్వరమ్మ పిలుపుమేరకు 61వ వార్డు తెలుగుదేశం సభ్యులు ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మద్య సోమేశ్, ప్రధాన కార్యదర్శి గాదం బోయిన జయశంకర్, వార్డు మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి శ్రీలక్ష్మి, పార్లమెంటరీ సెక్రెటరీ కాకి పోల్ రెడ్డి, చింతలపూడి సత్యనారాయణ, ఆర్మీ శ్రీను, సర్వసిద్ధి శ్రీను, ఊరుకోటి కాశి, చింతలపూడి శివ, ఊరుకోటి చెన్నారావు, సన్నీ యాదవ్, నాగల నూకరాజు, ఉరుకూటి పైడిరాజు, మురళి, తెలుగుదేశం అభిమానులు పాల్గొన్నారు.

ఆనందపురం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ తెలుగుదేశం, జనసేన పార్టీల ఆధ్వర్యంలో ఆనందపురం మండలం మాజీ ఉపాధ్యక్షులు తెలుగుదేశం నాయకులు మీసాల సత్యనారాయణ, జనసేన నాయకులు నాగేశ్వరరావు నివాసం వద్ద నిజం గెలవాలి అనే నినాదంతో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు రెడ్డి బాబు, అప్పల స్వామి, నాయకులు రమణ, జయరామ్, పైడి నాయుడు, వెంకటేష్ రాజెష్, అప్పల నాయుడు, శ్రీనివాస్, బంగారు నాయుడు పాల్గొన్నారు.

పెందుర్తి : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆ పార్టీ శ్రేణులు సబ్బవరంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టాయి. మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు వేగి పరమేశ్వర రావు, దొడ్డి ప్రకాష్, కోరివల్లి సుందర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు కరక దేముడు, పార్లమెంటు యువత అధ్యక్షుడు బుచ్చిరాజు ,ఎక్స్ సర్పంచ్ అప్పలరాజు, హరి గోపాల్ ,కోరాడ శ్రీను, కొటాన అప్పారావు సహా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కళ్ళకు నల్లరిబ్బన్లు కట్టుకుని ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సైకో పోవాలి బాబు రావాలంటూ నినదించారు. నిజం గెలవాలంటే హోరెత్తించారు.

గొలుగొండ: అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం సిహెచ్ నాగాపురం, ఏఎల్ పురం గ్రామంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు మాజీ సర్పంచ్ కొలగని రామారావు ఆధ్వర్యంలో నిజం గెలవాలి అనే కార్యక్రమంలో కళ్ళకు నల్లగంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులు అరికట్టాలని, నిజం గెలవాలి తెలుగుదేశం వర్ధిల్లాలి అని నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొప్పన ప్రసాదు, శానాపతి వరహాల బాబు, మాకిరి రెడ్డి నాయుడు, రెడ్డి బుజ్జి, కొత్తల ఎంపీటీసీ రుత్తల రామకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ గొంప వాసు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాయకరావుపేట: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు కు నిరసనగా తెలుగుదేశం పార్టీ నాయకులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టి బాబు, పట్టణ అధ్యక్షులు పెదిరెడ్డి శ్రీను, లెక్కల గోవింద్, బొంది కాశీ విశ్వనాథ్, జూరెడ్డి ప్రసాద్, చింతకాయల రాంబాబు, మలిపెద్ది వెంకట రమణ, బత్తిన అచ్చిరాజు, సూరా సుబ్రహ్మణ్యం, గుల్లా నాగరాజు, వేములపూడి అప్పారావు, కశింకోట సత్తిబాబు, చిరుకూరి పేర్రాజు, రాజన అది, గంపల చినరాజు, కట్ట శ్రీను, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టీం తారక్ ట్రస్ట్ సభ్యులు ఆర్థికసాయం

విశాలాంధ్ర - ఆనందపురం: ఇటీవల నీలకుండీలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మిందివానిపాలెం గ్రామానికి చెందిన జోగ సురేష్ కుటుంబానికి జూ.ఎన్టీఆర్ అభిమానులైన టీం తారక్ ట్రస్ట్ సభ్యులు ఆదివారం పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు నాగిశెట్టి పృథ్వీరాజ్ మాట్లాడుతూ ఇంటికి పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబానికి ఇది ఉడతా సహాయం లాంటిదని, ఈ ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్క ట్రస్ట్ సభ్యునికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో పక్కుర్తి అప్పలనాయుడు, సాయి, పవన్, బూర్లు అప్పలనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సాధికార బస్సుయాత్రతో ప్రజలకు ఒరిగేదేమి లేదు

విశాలాంధ్ర - చింతపల్లి : - వైకాపా అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రతో రాష్ట్ర ప్రజలకు ఒరిగేదేమి లేదని చింతపల్లి మండల జనసైనికుడు ఉల్లి సీతారాం ఒక ప్రకటనలో తెలిపారు. వైకాపా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ పథకాల పేరుతో ఘోరంగా మోసం చేసిందని ఆయన ఎద్దేవా చేశారు. మన్య ప్రాంతంలో గిరిజన చట్టాలు, హక్కులను కాలగర్భంలో కలిపేసారని, గిరిజన ప్రజానీకాన్ని మోసం చేయడమే కాకుండా సామాజిక సాధికార బస్సుయాత్ర.పేరుతో ప్రజాధనాన్ని వృథా చేయడమే గాక, ప్రజలను వంచించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. 175 నియోజకవర్గాలకు 175 స్థానాలను తామే కైవసం చేసుకుంటామని ప్రకటించే వైకాపా నమ్మకం లేకనే 175 నియోజకవర్గాలలో బస్సు యాత్రను చేసి ప్రజలను మరో మారు మభ్య పెట్టాలని చూస్తుందని ఆయన విమర్శించారు. ఇటువంటి కుట్రపూరితమైన ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని, 2024 సార్వత్రిక ఎన్నికలలో వైకాపా ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన జోస్యం చెప్పారు. జనసేన, తెదేపా ఉమ్మడి ప్రణాళికతో గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. గిరిజనులకు గుండెకాయలాంటి జీవో నెంబర్ 3 రద్దుచేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు గిరిజనులను దూరం చేశారని ఆయన ఆరోపించారు. జనసేన, తెదేపా తోనే నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, యువతతోనే రాష్ట్రానికి మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడుగా కర్రి ధర్మరావు

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండల ఏపీటీఎఫ్ అధ్యక్షుడుగా కర్రి ధర్మరావు ఎన్నికయ్యారు. ఆదివారం మండలంలోని తిమ్మాపురం గ్రామంలో నారాయణపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎపిటిఎఫ్ సంఘం సమావేశం ఏర్పాటు చేయగా ఎన్నికల నిర్వహణకు పరిశీలకుడు ఎస్. ఫాల్గుణరావు, ఎన్నికల అధికారిగా సిహెచ్.అప్పలరాజు వ్యవహరించారు. మండల అధ్యక్షుడుగా కర్రి ధర్మరావు, ప్రధాన కార్యదర్శిగా జి.సుశీల్, గౌరవ అధ్యక్షులుగా కె.రామకృష్ణను ఎన్నుకున్నారు. పలువురు జిల్లా కార్యవర్గం సభ్యులు, మండల కమిటీని ఎంపిక చేశారు.

అడ్డురోడ్డులో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని అడ్డురోడ్డులో బి.బి.ఆర్. ప్రజా వైద్యశాల వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పలువురు రోగులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.బంగారయ్య మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు.

సింహ గర్జనకు తరలి వెళ్లిన ముస్లింలు

విశాలాంధ్ర - పెందుర్తి : రాజకీయ రిజర్వేషన్లు కోరుతూ గుంటూరులో తలపెట్టిన నూర్ భాషా దూదేకుల ముస్లిం సింహగర్జనకు పెందుర్తి నుండి ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఉత్తరాంధ్ర జిల్లాలనుండి బయలుదేరిన బస్సులను నూర్ భాషా యువజన సంఘం అధ్యక్షులు షేక్ షఫీ ఉల్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరతరాలుగా దూదేకుల కులస్తులు అన్ని విధాలుగా వెనుకబడి ఉన్నారని, ఏ ప్రభుత్వాలు ఇప్పటి వరకు పాటు సరిగా పట్టించుకోలేదని వాపోయారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర - గొలుగొండ: అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఏఎల్ పురం హైస్కూల్లో 1985 - 1986లో 10వ తరగతి చదివిన విద్యార్థులు 38 సంవత్సరాలు తర్వాత గెట్ టు గెదర్ అయ్యారు. ప్రతి ఒక్కరూ తమ ఫ్యామిలీతో కలుసుకొని ఆనాటి మధుర క్షణాలు తీపి గుర్తులు చిలిపి పనులను గుర్తుచేసుకున్నారు. గురువులైనటువంటి శ్రీనివాస్, రమణలను పూలమాలలు వేసి సత్కరించారు. 38 సంవత్సరాలు తర్వాత స్నేహితుల కలయికకు కృషిచేసిన దుల్లా శ్రీనివాస్, పూతి చినబాబు, మహేశ్వరికి మిగతా స్నేహితులు అభినందించారు.

డయాబెటిస్ వ్యాధిపై అవగాహన అవసరం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: సెంటర్ ఫర్ ఎండో క్రైనాలజి వైద్యులు డాక్టర్ కిరణ్ కుమార్ గోళ్ళ, అవ్యాన్ స్కిన్ హెయిర్, లేసర్ క్లినిక్ వైద్యురాలు ఎర్రోజు శ్వేతా మాధవి సంయుక్తంగా డయాబెటిస్ వ్యాధిగ్రస్తులలో మానసిక ఉల్లాసాన్ని ఆత్మ ధైర్యాన్ని పెంపొందించాలానే సంకల్పంతో " డయాబెటిస్ కేర్ ఇన్ స్పోర్ట్స్ అండ్ ఎక్సర్సైజెస్" పేరుతో ఆదివారం ఉదయం నగరంలోని పోర్ట్ స్టేడియంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. డయాబెటిస్ వ్యాధిగ్రస్తులతో క్రికెట్ మ్యాచ్, డయాబెటిస్‌పై అవగాహన సదస్సు, ఉచిత రక్త, న్యూరోపతి పరీక్షల నిర్వహణలతో పాటు వ్యాధిగ్రస్తులకు డయాబెటిస్ మేనేజ్మెంట్ కిట్ లను అందిచారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ గోళ్ళ మీడియాతో మాట్లాడుతూ టైప్ వన్ డయాబెటిస్ వ్యాధిగ్రస్తులలో అవగాహన పెంపొందించేందుకు వారికి క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగిందని ఈ టైప్ వన్ డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు ఇన్సులిన్ వాడుతుంటారని రోజుకు 3 నుండి 4 సార్లు ఇన్సులిన్ వాడవలసిన అవసరం ఉంటుందని, వారి శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి ఆగిపోవటంతో వారు ఇంజక్షన్ల రూపంలో ఇన్సులిన్ అందించడం జరుగుతుందని తెలిపారు. డయాబెటిస్ వ్యాధికి ప్రస్తుతం అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని వాటిని కూడా వీరికి వివరించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం ఎర్రోజు శ్వేతా మాధవి మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా డయాబెటిక్ వ్యాధిగ్రస్తులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని వాటి రిపోర్టులు ఆధారంగా వారికి షుగర్ లెవెల్స్ కంట్రోల్‌లో ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కాశీ విశ్వనాథ్, మైరా మీడియా ఉత్తరాంధ్ర ఇన్చార్జ్ ఉదయ్ కొల్లి, వందమందికి పైగా డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

చంద్రబాబు ఏ తప్పు చేయకుంటే 50 రోజులు పాటు జైల్లో ఎందుకుంటారు?

లోకేష్ పై రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఫైర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : తన తండ్రిని అరెస్టు చేసి 50 రోజులు అయిందని, ఇప్పటికి సాక్ష్యాలు చూపటం లేదని, తన తండ్రిపై వచ్చిన ఆరోపణలకు రుజువులు ఏమిటని లోకేష్ అరుపులు పెడబొబ్బలు పెట్టడం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. స్థానిక సర్క్యూట్ హౌస్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసిన తర్వాత కోర్టులో జరిగిన వాదోప వాదనలను ప్రజలు గమనించారని అన్నారు. కేసులకు సంబంధించిన రుజువులు న్యాయవాదులు కోర్టుకు సమర్పిస్తారు కానీ, నేరం చేసిన వారికి ఇవ్వరు అని ఆయన స్పష్టం చేశారు. 371 కోట్ల రూపాయలు కొట్టేసిన చంద్రబాబు తాను తప్పు చేయలేదని ఇప్పటికి బుకాయిస్తున్నాడని, ఆయన స్కిల్ డెవలప్మెంట్ వ్యవహారంలో 15 చోట్ల సంతకాలు చేశారని, అసెంబ్లీ సాక్షిగా తాము ఈ విషయాన్ని బహిర్గతం చేసామని కూడా అమర్నాథ్ తెలియజేశారు. ఈ కుంభకోణానికి తమకు ఎటువంటి సంబంధం లేదంటూ సిమెన్స్ సంస్థ యాజమాన్యం తేల్చి చెప్పిందని, విచారణ సంస్థలు 150 మంది దగ్గర నుంచి వాంగ్మూలాలు తీసుకున్నాయని, నాలుగు వేల పేజీల నివేదికను కోర్టులకు సమర్పించాయని మంత్రి అమర్నాథ్ వెల్లడించారు. డిజైన్ టెక్ ఎప్పుడు వచ్చిందో కూడా తెలియదని, లేని కంపెనీలు ఉన్నట్టు చూపించి, కోట్ల రూపాయలను జూబ్లీహిల్స్ ప్యాలెస్ కు తరలించారని మంత్రి అమర్నాథ్ ఆరోపించారు. తప్పుచేసి దొరికిపోయాడు కాబట్టే 50గా జైల్లో ఉంటున్నారని అన్నారు. ఇలా ఉండగా వ్యవస్థలను మేనేజ్ చేసే చాకచక్యం చంద్రబాబుకే ఉందని, ఈ విషయంలో ఆయనకు గొప్ప బహుమతి ఇవ్వాలని అన్నారు. 45 ఏళ్ల ఆయన రాజకీయ జీవితంలో ఎక్కువ కాలాన్ని వ్యవస్థలను మేనేజ్ చేయడంలోనే గడిపేసారని అమర్నాథ్ ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు పై పెట్టిన అనేక కేసులపై స్టేలు తెచ్చుకుని తప్పించు కుంటూ వస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ నుంచి పార్టీని లాక్కుని, ఆ పార్టీ గుర్తును కూడా దక్కించుకునేందుకు వ్యవస్థలను ఏ విధంగా మేనేజ్ చేశారో తెలుగు ప్రజలకు తెలియంది కాదని అమర్నాథ్ అన్నారు. అనేక నేరాలకు పాల్పడిన చంద్రబాబు మొన్నటి వరకు దొరలా తిరిగాడని, నేరాలు బయటపడటంతో జైల్లో ఉన్నారని మంత్రి అమర్నాథ్ అన్నారు. జగన్మోహన్ రెడ్డి వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నట్టు లోకేష్ గొంతు చించుకుంటున్నాడని, ఆయన తండ్రి అరెస్టు అయిన కొద్ది రోజులకే లోకేష్ ఎందుకు ఢిల్లీ పెద్దల చుట్టూ తిరగాల్సి వచ్చిందని అమర్నాథ్ ప్రశ్నించారు. లోకేష్ కేంద్రమంత్రి అమిత్ షాను ఎందుకు కలవాల్సి వచ్చిందో బహిర్గతం చేయాలని ఆయన కోరారు. ఆదాయపన్ను శాఖ, ఎన్ఫోర్స్మెంట్ అండ్ డైరెక్టరేట్ అధికారులు చంద్రబాబుకు నోటీసులు ఇవ్వడానికి వస్తే, వారికి అధికారం లేదంటూ తప్పించుకోలేదా? అని ఆయన ప్రశ్నించారు. తన బండారం బయటపడుతుంది అన్న భయంతో చంద్రబాబు తన పి.ఏతో సహా మరొక వ్యక్తిని ఎందుకు దేశాలు దాటించారని అమర్నాథ్ ప్రశ్నించారు. చంద్రబాబును రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఆయన ఇంట్లో కన్నా బాగా చూసుకుంటున్నారని, లేని రోగాలను ఉన్నాయని చెప్పుకుంటూ, తన తండ్రికి అన్యాయం జరుగుతోందని లోకేష్ చెప్పడంలో వాస్తవం లేదని మంత్రి అమర్నాథ్ అన్నారు. ' నీ తండ్రి వారసత్వం నీకు వచ్చి. నీ తండ్రిని ఏం చేస్తావో అన్న భయం మాకు ఉంది తప్ప, నీ తండ్రి ఆరోగ్యంగా ఉండాలని తాము ఎప్పుడూ కోరుకుంటు ఉంటాం' అని మంత్రి అమర్నాథ్ అన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రవ్యాప్తంగా సామాజిక బస్సుయాత్ర సాగుతోందని, దీనికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, దీన్ని తప్పుదారి పట్టించేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు అనేక కుట్రలు పన్నుతున్నారని మంత్రి అమర్నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు అధికారంలో ఉండగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను చంద్రబాబు పూర్తిగా విస్మరించారని, వారికి న్యాయం చేయాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తున్న తమపై కుట్ర చేస్తున్నారని ఆయన అన్నారు. చంద్రబాబు రాజకీయ జీవితంలో ఏదో పార్టీతో పొత్తు పెట్టుకుని ఎన్నికల బరిలోకి దిగేవారని, 2019లో ఒంటరిగా పోటీ చేసి 23 సీట్లు గెలుచుకుని తన బలమేమిటో తెలుసుకుని చతికల్పడ్డారని అమర్నాథ్ విమర్శించారు.

చంద్రబాబు విడుదల కోరుతూ ఐటి ఉద్యోగి పాదయాత్ర

విశాలాంధ్ర - పాయకరావుపేట : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ, ఆయన్ను వెంటనే విడుదల చేయాలని ఎస్.రాయవరం గ్రామానికి చెందిన ఐటి ఉద్యోగి మద్దాల శ్రీనివాసరావు స్వగ్రామం నుండి కాకినాడ జిల్లా, అన్నవరంకు పాదయాత్ర చేపట్టారు. శ్రీనివాసరావు చేపట్టిన పాదయాత్ర పాయకరావు పేట చేరుకోవడంతో స్థానిక టిడిపి నాయకులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, బొంది కాశీవిశ్వనాద్, వల్లా విలియంకేరి, సూరా సుబ్రమణ్యం, జూరెడ్డి ప్రసాద్, కశింకోట సత్తిబాబు, ఏడిద సురేష్, చిరుకూరి పేర్రాజు, గుల్లా నాగరాజు, వేములపూడి అప్పారావు, పెదిరెడ్డి నాగ వెంకటరమణ, గొర్లె లక్ష్మీ నారాయణ, రాజాన ఆది, గంపల చినరాజు, ముంజులూరి దుర్గా ప్రసాద్, దువ్వ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్స్ వెటరన్ రన్నింగ్ పోటీల్లో ప్రసాద్కు గోల్డ్ మెడల్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ఉమ్మడి విశాఖ జిల్లాలో ఆదివారం జరిగిన "మాస్టర్స్ వెటరన్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ "రన్నింగ్ పోటీలోఅల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్ట్ మండలం జర్రి వడ గ్రామం, పెదగూడ పంచాయ తి కి చెందిన ప్రసాద్ 800మీటర్ రన్ లో మొదటి స్థానంలో నిలిచిగోల్డ్ మెడల్ సాధించారు. అంతేకాకుండా రాష్ట్ర స్థాయి పోటీలకు సైతం ఆయన ఎంపికయ్యారు. డిసెంబర్ లో ప్రకాశం జిల్లాలో రాష్ట్ర స్థాయి రన్నింగ్ పోటీలో ఆయన పాల్గొంటారు. ప్రసాద్ అనకాపల్లి మండలం కొత్తూరుబినర్సింగరావుపేట లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ ఇంగ్లీష్ స్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. ప్రసాద్కు గోల్డ్ మెడల్, రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల వాళ్ల అసోసియేషన్ సెక్రటరీ వరప్రసాద్, ఇతర సిబ్బంది అభినందించి, ఆయన సాధించిన సర్టిఫికెట్, మెడల్ అందించి వర్షం వ్యక్తం చేశారు.

భూ ఖబ్జాలకు కేర్ ఆఫ్‌గా చోడవరం

లంచాల మత్తులో ప్రభుత్వ భూములను రియల్టర్లకు ధారాదత్తం చేస్తున్న రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర - చోడవరం : అధికార పార్టీ నేతల కనుసన్నల్లో భూ ఖబ్జాలు, దంధాలకు చోడవరం కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిందని భారత కమ్యూనిస్ట్ పార్టీ, అనుబంధ ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. అధికార పక్షం నేతలు, దొరబాబులు రియల్టర్ల అవతారమెత్తి, ప్రభుత్వ భూములను దర్జాగా ఖబ్జా చేస్తుంటే, లంచం మత్తులో రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. చోడవరం నుండి లక్ష్మీపురం వెళ్లే దారిలో రెవెన్యూ సర్వే నెం. 11/2, 11/4 లో సుమారు 60 సెంట్లు ప్రభుత్వ భూమి, రస్తా రహదారులను యధేచ్ఛగా ఖబ్జా చేసి, ప్లాట్లు వేసి, దర్జాగా అమ్మేస్తున్నారని గ్రామస్థులు చెబుతున్నారు. కమ్యూనిస్ట్ పార్టీ ఆందోళనలతో ఇప్పటి వరకు సంభందిత సమస్య తమ దృష్టికి రాలేదన్న వి.ఆర్వోలు, రెవెన్యూ అధికారులు ఆదివారం ఎమ్మెల్యే, అధికార పార్టీ నేతల చుట్టూ ప్రదిక్షణలు మొదలు పెట్టారు. ఖబ్జా దారులు కొందరు కమ్యూనిస్టులపై బెదిరింపు దాడులకు దిగుతున్నారు. రియల్టర్లు, బడాబాబులు ఖబ్జా చేస్తున్న చోట జగనన్న భూ రక్ష క్రింద ఎటువంటి రీ సర్వే జరగకుండా అధికార పార్టీ నేతలే అడుగడుగునా అడ్డు పడుతున్నారని రెవెన్యూ అధికారులు ఆరోపిస్తున్నారు. ద్వారకా నగర్ కు చెందిన వారు గతంలో ఇదే సర్వే నెంబర్ లో పశువుల పాక వేసుకుని జీవిస్తుంటే, ప్రభుత్వ భూమి రస్తా ఖబ్జా జరిగిందంటూ ఆఘ మేఘాలపై కోర్టు అనుమతితో రెవెన్యూ అధికారులు జీవనాధారంను కూల్చివేశారు. ఇదే రెవెన్యూ సర్వే నెంబర్ 11లో ఖబ్జాలకు పాల్పడిన అధికార పార్టీ నేతలు, రియల్ ఎస్టేట్ వ్యాపారలకు ఈ చర్యలు వర్తించవా అని ద్వారకానగరం వాసులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ భూములు, రహదారి రస్తా గోర్జి లు, దర్జాగా ఖబ్జా చేసి, భారీ వృక్షాలను కూలదోసి, ప్రభుత్వ వాల్టా చట్టాలను ధిక్కరించిన వారిపై కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకుని, ప్రభుత్వ భూములు కాపాడవలసినదిగా భారత కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా సమితి సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేస్తున్నారు. పేదవాడు రోడ్డు పక్కన చిన్న గుడిసె వేసుకుంటే తీసివేసే అధికారులు దర్జాగా ప్రభుత్వ ఆస్తుల్ని కబ్జా చేస్తూ ఉంటే, అధికారుల స్పందన లేకపోవడం అవినీతికి నిదర్శనంగా మారుతోందా అని ప్రశ్నించారు. రోడ్డుకి ప్రక్కన ఉన్న చెట్లను నరికివేసి లే ఔట్ లో కలుపుకొన్నను, పంచాయతీరాజ్, రెవెన్యూ అధికారులు కనీసం అటువైపు చూసే పరిస్థితి లేదని, పైగా మా దృష్టీ కి రాలేదని తప్పుకుంటున్నారని అన్నారు. అధికారులు వెంటనే చర్యలు చేపట్టి ప్రభుత్వ ఆస్తిని కాపాడాలని చెట్లు నరికిన రియల్ వ్యాపారస్తులపై వాల్టా చట్టం క్రింద కేసు పెట్టి వారిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని, రెవిన్యూఅధికారులు సర్వే చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని, లేనిపక్షంలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మరో భూ పోరాటం తప్పదని తెలియజేశారు.

సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయండి

ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర - చింతపల్లి : అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంగా నేడు నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చెయ్యండని వైకాపా శ్రేణులకు ఆ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు పాడేరు నియోజకవర్గం శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. విశాలాంధ్ర ప్రతినిధితో ఆదివారం ఆమె మాట్లాడుతూ తమ ప్రభుత్వం రాబోవు సార్వత్రిక ఎన్నికలలో 175 నియోజకవర్గాలలో వైకాపా అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకమైన సామాజిక సాధికార బస్సు యాత్రకు శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలోని 175 నియోజక వర్గాలలో ఈ యాత్ర కొనసాగుతుందని, నేడు పాడేరులో ఈ యాత్ర జరగబోతున్నందున నియోజకవర్గానికి చెందిన ఐదు మండలాల ప్రజా ప్రతినిధులు, నామినేటెడ్ పదవులలో ఉన్న వారు, అదేవిధంగా నాయకులు, కార్యకర్తలు, అభి మానులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

ఏపిటీఎఫ్ నూతన కార్యవర్గం ఏర్పాటు

విశాలాంధ్ర - మాకవరపాలెం : మండల శాఖ ఏపిటిఎఫ్ నూతన అధ్య క్షుడిగా ఎన్ శ్రీరామ్మూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఏపీడిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు డి నూకరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ టీఎఫ్ మండల శాఖ నూతన కార్య వర్గం లో గౌరవ అధ్యక్షులుగా జిఆర్ఎస్ఎన్ రాజు కార్యదర్శిగా బిఎస్ఎస్ మల్లేష్ లింగం ఉపాధ్యక్షులుగా ఆర్ వరహాలు బాబు,ఆర్ సంధ్యారాణి, సెక్రటరీగా జి వెంకటలక్ష్మి జిల్లా కౌన్సిలర్స్ గా కే పద్మ కే లక్ష్మీరాయ్ పి లచ్చాపాత్రుడు అశోక్ సామ్రాట్ ఎండి మల్లేశ్వర రావు ఎంపికైనట్లు ఆయన అన్నారు. అనంతరం అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు ఎన్నికల పరిశీలకుడు నూకరాజు కార్యవర్గం అందరి చేత ఏపీటీఎఫ్ ప్రతిజ్ఞ చేయించారు.

వైకాపా ప్రభుత్వంలో గిరి గ్రామాలకు సిమెంటు రహదారులు

సిమెంటు రహదారి నిర్మాణానికి శంఖు స్థాపన చేసిన సర్పంచ్ పుష్పలత

విశాలాంధ్ర - చింతపల్లి : వైకాపా ప్రభుత్వంలో గిరిజన గ్రామాలలో ప్రతీ వీధికి సిమెంటు రహదారుల కల్పన జరుగుతుందని, ఇటువంటి ప్రభుత్వాన్ని ప్రజల ఆశీర్వదించాలని సర్పంచ్ దురియా పుష్ప లత అన్నారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు సుమారు రూ4 లక్షలతో కందుల గాదె గ్రామంలో సిమెంటు రహదారి నిర్మాణానికి ఆదివారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో సిమెంట్ రహదారుల నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుందని, సిమెంటు రహదారుల నిర్మాణానికి గ్రామస్తులు సహకరించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి ,సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకుంటూ, పథకాలు పొందని అర్హులను తమ దృష్టికి తీసుకువస్తే వారికి కూడా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు పొందే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా గ్రామస్తులకు ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, పంచాయతీ వార్డు సభ్యుడు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

మాకవరపాలెం మండలంలో మహిళా ఓటర్లే అధికం

విశాలాంధ్ర - మాకవరపాలెం : మాకవరపాలెం మండలంలో పురుషుల కంటే మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారని తహసిల్దార్ ఎం వి ప్రసాద్ తెలిపారు. మండలంలో మొత్తం 45,252 మంది ఓటర్లు ఉన్నారని వారిలో మహిళా ఓటర్లు 23,151 మంది ఉండగా పురుషులు 22, 098 ఉన్నారని తహసిల్దార్ అన్నారు మాకవరపాలెం పంచాయతీ పరిధిలో 3612 మంది ఓటర్లు ఉన్నారు డిసెంబర్ 9 వరకు జాబితాలో మార్పులు చేర్పులు చేసుకోవచ్చున్నారు.

వ్యవస్థలను మేనేజ్ చేస్తూ చంద్రబాబుపై పగ సాధిస్తున్న జగన్ రెడ్డి : బుద్ధ నాగజగదీష్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : రాష్ట్ర అభివృద్ధి, పాలన, అంతా గాలికి వదిలేసి కేవలం తెలుగుదేశం పార్టీని, చంద్రబాబు నాయుడును జైలు నుండి విడుదల కాకుండా ఉండడానికి కోర్టులలో విచారణ జాప్యం చేయడానికి ఎత్తులు కుయుక్తులు, పన్నాగాలు, పన్నుతూ తనకున్న సర్వ అధికారాలను దుర్వి నియోగం చేస్తూ జైల్లో చంద్రబాబుకు రక్షణ లేకుండా జగన్ రెడ్డి చేస్తున్నారని వారి వ్యవహారాల పట్ల ప్రజలకి కూడా నమ్మకం పోయిందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుల మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు జగన్ రెడ్డి పాలనపై విరుచుకుపడ్డారు. చంద్రబాబు నాయుడును జైల్లో బంధించి 50 రోజులైనప్పటికీ ఏ తప్పు చెయ్యకపోయినా వ్యవస్థలను మేనేజ్ చేస్తూ ఆయనను ప్రజల మధ్యకు రానీయకుండా చట్టములో ఉన్న లసుగులను వినియోగించు కుంటూ, తన కేసుల్లో ఉన్న కుయుక్తులను వినియోగించుకుంటూ చంద్రబాబును ఇబ్బందు పెడు తున్నారని నాగ జగదీష్ ఆవేదన వ్యక్తపరిచారు. గతంలో రాజకీయంగా కక్ష సాధింపులు చూసామని, ఇప్పుడు వ్యక్తిగత కక్షలు జగన్ రెడ్డి పాలనలోనే చూస్తున్నామని, చంద్రబాబును జైల్లోనే చనిపోతారు అంటూ మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపీలు, స్టేట్మెంట్లు ఇస్తుండటం వల్ల మా నాయకుడు భద్రత పట్ల సందేహాలు ఉన్నాయని వాటిని నివృతం చేయవలసిన బాధ్యత హోం శాఖ మంత్రిపై ఉన్నప్పటికీ ఆమె మౌనం వహించడం అనుమానాలకు తావిస్తుందని నాగ జగదీష్ అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ జరిగింది అని చెబుతున్న ప్రభుత్వం సిఐడి అధికారులు స్కిల్ స్కామ్ లో ఎటువంటి ఆధారాలు సిఐడి కోర్టుకి తెలపకపోవడం జగన్ రెడ్డి సిఐడి కలిసి చంద్రబాబుపై కక్ష సాధిస్తున్నారని నాగ జగదీష్ తెలియజేశారు. చంద్రబాబును జైల్లో ఉంచడానికి ప్రజాధనాన్ని లాయర్లకు ఫీజుల రూపంలో కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతుందని, సుప్రీంకోర్టు లాయర్ ముకుల్ రోహిత్ వారం వారం వాయిదాలు అడుగుతూ బెయిల్ రాకుండా జగన్ రెడ్డి జాప్యం చేస్తున్నాడని నాగ జగదీష్ మండిపడ్డారు. జగన్ రెడ్డికి దమ్ము ఉంటే ఆధారాలు బయట పెట్టాలని, మా నాయకుడు చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు పెట్టించి,2 లక్షల 13 వేల మందికి శిక్షణ పొందారు అనేది నిజం 76 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి అన్నది నిజం, ఫైబర్ గ్రిడ్ లో 10 లక్షలు కనెక్షన్లు ఇచ్చింది నిజం ఏటా 100 కోట్లు వ్యాపారం చేస్తున్న ఫైబర్ గ్రిడ్ ఏర్పాటు నిజం, వ్యవస్థలను మేనేజ్ చేస్తూ మా నాయకుడుని దీర్ఘకాలం బంధించి జైల్లోనే ఉంచాలని చూస్తే ఊరుకోబోమని, ప్రజా ఉద్యమాలు నిర్మించి ప్రజా క్షేత్రములో ప్రభుత్వ దుర్నీతిని ఎండగడతామని నాగ జగదీష్ వైసీపీ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. విలేఖరి సమావేశంలో సాలాపు నాయుడు బోడి వెంకటరావు ఆళ్ల రామచంద్రరావు బొడ్డేడ మురళి తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ పార్క్‌ను ప్రైవేట్ పార్కింగ్‌గా చేస్తున్న ప్రబుద్ధులు....

మొద్దు నిద్రలో పంచాయతీ పాలకులు, అధికారులు

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం పెద్ద వెలమ వీధిలో గల పూసర్ల సీతారామయ్య, విజ్జపు రాజేశ్వరరావుల మెమోరియల్ పబ్లిక్ పార్క్ ను కొందరు బడా బాబులు కారు పార్కింగ్ గా మార్చేశారు అని దివంగత ఉదారుల కుటుంబ సభ్యులు, స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆట విడుపు, ఆహ్లాదం కోసం గతంలో గ్రామానికి చెందిన పెద్ద షావుకారులైన పూసర్ల సీతారామయ్య, విజ్జపు రాజేశ్వం రావులు స్థలాన్ని కేటాయించి పబ్లిక్ పార్కు ఏర్పాటు చేశారు. రాను రాను ఊరు పెరగడంతో, దీని నిర్వహణ గ్రామ పంచాయతీకు అప్పగించారు. పంచాయతీ పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతో పబ్లిక్ పార్క్ కాస్త ప్రైవేట్ ఫంక్షన్లకు, ప్రైవేట్ పార్టీలకు పార్కింగ్ స్థలంగా మారుతోందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీని వలన పంచాయితీకి ఎటువంటి ఆదాయం రాకపోగా, పార్క్ లో అసాంఘిక కార్యకలాపాలు పెచ్చుమీరతున్నాయని ప్రజా సంఘాలు, మహిళలు చెబుతున్నారు. తక్షణమే పంచాయతీ ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, మహిళలు, ప్రజా సంఘాలు వారు డిమాండ్ చేస్తున్నారు.

అనధికార, ప్రతిపక్షాలు ఎన్నికలకు సమాయత్తం

విశాలాంధ్ర - మధురవాడ : అధికార వైకాపా సామాజిక సాధికార బస్సు యాత్ర తోనూ,ప్రతిపక్ష టీడీపీ చంద్రబాబు భవితకు భరోసా కార్యక్రమాలతో రానున్న ఎన్నికలకు పటిష్ట ప్రణాళికలతో ముందుకు సాగుతున్నాయి. కార్యనిర్వాహక రాజధాని కానున్నవిశాఖలో,ముఖ్యంగా భీమిలి నియోజకవర్గం మధురవాడ లో అది మరీ స్పష్టమౌతుంది. జీవీయంసీ.జోన్ 2 లో 5,6,7,8 అవార్డులు భీమిలి నియోజకవర్గ పరిదీ లో వున్నాయి.వీటిలో 5,7 అవార్డులు పక్కా పాతగ్రామాలు, ఆరెండింటి లో టీడీపి కార్పొరేటర్లు వున్నారు.ఇక 6,8వార్డులు వైకాపా కార్పొరేటర్లు వున్నారు. కగా హౌసింగ్ బోర్డ్ కాలనీ ఏర్పాటు వలన బక్కన్నపాలెం పంచాయితీ నుండి పీయం పాలెం పంచాయితీ ఏర్పడగా పాత పీయం.పాలెం పాత గ్రామాన్ని విడిచి,పాత బక్కన్నపాలెం తో కలిసి 6వ.వార్డు. ఇక సాగర్ నగర్.గృహసముదాయం ఏర్పాటు తో పాత ఎండాడ పంచాయితీ నుండి విడదీసి ఏర్పాటు చేసిన గుండ్లవాని పాలెం పంచాయితీ తో పాత ఎండాడ పంచాయితీ మొత్తం కలిపి 8వ.వార్డు. దీనిలో కొంత మధురవాడ ప్రాంతం కూడా వుంది. 5,7వార్డు లలో రాజీవ్ గృహకల్ప,వైయస్సార్ కోలనీ,స్వతంత్రనగర్,దాక్యార్డ కోలనీ ,,వాంభేకోలనీ తదితరాలు వున్నా,వాటి లోపేదల కోలనీలే ఏక్కువ వారు గత కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ కే స్థానిక టీడీపీ అభ్యర్థుల వైపే మొగ్గు చూపి గెలిపిం చారు. ఈ ప్రాంత లో అధికార వైకాపా,తమ సంక్షేమ పథకాలు, బడుగు బలహీన,వెనుక బడిన సామాజిక వర్గాలకు తమ పార్టీ ఇచ్చిన ప్రాధాన్యత ను వివరిస్తూ సామాజిక సాధికారిక బస్సు యాత్ర నిర్వహిస్తుండగా.. ప్రతిపక్ష టీడీపి చంద్రబాబు భవితకు భరోసా అంటూ అభివృద్ధి జరగాలంటే బాబు రావలసిన అవసరాన్ని వివరిస్తుంది ప్రచారం చేస్తుంది. అధికార వైకాపా వెలంటీర్లు, గృహ సారధు లతో ఓటర్ల నమోదు కు అడుగులు వేస్తుండగా,టీడీపీ తమ బూతు కమిటీలను పటిష్ట పర్చి వాటి ద్వారా ఇంటిం టి కి వెళ్ళి అసలైన ఓటర్ల ను నమోదుచేయించి, దొంగఓట్లను అరికట్టే దిశగాఅడుగులు వేయనుంది. దీనికి నవంబర్ 1ని ఖాయం చేసింది.కార్యనిర్వాహక రాజధాని కానున్న ఈ ప్రాంత లో అధికార వైకాపా ఒంటరి పోరు కాగా,ప్రతిపక్ష టీడీపీ కి జనసేన,సీపీఐ తదితర పార్టీ లు మద్దతు పాలక వున్నాయి. ముమ్ముందు పరిణామాలపై మరో కథనం లో ...

ఆనంద్‌కుమార్‌ను అఖండ మెజారిటీతో గెలిపించి జగనన్నకు బహుమతిగా ఇవ్వాలి

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ కుమారీ క్యాటరింగ్ వారి ఆర్థిక సహకారంతో పర్యావరణ పరిరక్షణలో భాగంలో పర్యావరణ హిత సంచులు పంపిణీ కార్యక్రమం గోపాలపట్నం రైతు బజార్ ప్రాంగణంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు సంచులు పంపిణీ చేశారు. అనంతరం జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ భాస్కరరావు ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద 91వ వార్డు లక్ష్మీ నగర్, రామకృష్ణ నగర్ 482,483 సచివాలయాలకు సంబంధించి ఆర్పీలు, వాలంటరీలు, గృహసారథులు, కన్వీనర్లు, కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బెహరా భాస్కర రావు గారు మాట్లాడుతూ అక్కచెల్లెమ్మలకు దసరా దీపావళి సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపి.ఎం.ఎస్.ఎం.ఈ.డిసి చైర్మన్ ఆదారి ఆనంద్ కుమార్ చీరలు బహుమతిగా ఇవ్వడం జరిగిందని, అక్కా చెల్లెమ్మలకు చీరలు పంపిణీ చేస్తూ ఆదారి ఆనంద్ కుమార్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు సాగిస్తూ సొంత నిధులతో ఎన్నో కార్యక్రమాలు చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని ఈరోజు తన సొంత నిధులతో అక్క చెల్లెమ్మలకు చీరలు పంపిణీ కార్యక్రమం చేస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, రాబోయే ఎన్నికల్లో మనందరం మన అభ్యర్థి ఆదారి ఆనంద్ కుమార్ గారిని అఖండ మెజారిటీతో గెలిపించి మన జగనన్నకు బహుమతిగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో 91వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, గేదెల మురళీకృష్ణ, కాళ్ళ వీర్రాజు, ఊటపల్లి గోవిందు, వెంకట్, గంగరాజు, జివి రమణ, సిఓ ఝాన్సీ, ఆనంద్ కుమార్ గారి స్టాఫ్ త్రినాథ్, తేజ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్ అభివృద్ధికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ ఆర్థిక సహకారం

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం వాకర్స్ క్లబ్ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ వరాల జల్లు కురిపించారు. వాకర్స్ క్లబ్ ఆవరణలో ఆదివారం క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ ఓరుగంటి రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు. క్లబ్ వాతావరణం, నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేసి, సమావేశంలో మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా, ఆనందంగా వుండేందుకు శారీరక వ్యాయామం అవసరమని తెలియజేశారు. త్రాగు నీటి బోరును ఎమ్మెల్యే ప్రారంభించారు. క్లబ్ భవనం పై మొదటి అంతస్తు నిర్మాణానికి రూ.50,116లు నగదు, ఏ.సి., నిర్మాణ పనులకు అవసరమయ్యే ఇసుక ఇస్తానని ధర్మశ్రీ హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా ఏ సహాయం అవసరమైన చేస్తానని తెలిపారు. క్లబ్ సభ్యులు, సామాజిక కార్యకర్తయిన వసుమర్తి మల్లిక్ స్లాబ్ కు పిక్క ఇస్తానని చెప్పారు. కామిరెడ్డి జగన్నాథం రూ.10,000 విరాళం ప్రకటించారు. అనంతరం న్యాయ వాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాండ్రేగుల డేవిడ్, ఎ.పి.పి. వి.వెంకటరావులను వారు సత్కరించారు. క్లబ్ నకు ఇన్వెర్టర్ బహుకరించిన బొడిగ శ్రీనివాసరావు, వీధి దీపాలు ఏర్పాటు కు సహకరించిన లైన్ ఇన్స్పెక్టర్ కనిశెట్టి నాగ అప్పారావు, క్లబ్ నకు సేవలందించే కార్పెంటర్ రాజు, యోగా శ్రీను, కొమ్మిరెడ్డి భాస్కరరావు, కె. నాగేశ్వరరావు, విస్సారపు నాగూర్ లను విప్ ధర్మశ్రీ శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సంయుక్త కార్యదర్శి ఎం.జి.మనోహర్, సమన్వయ కర్త టి.వి.రమణ అధ్యక్షత వహించారు. జాజుల జగ్గారావు, తటవర్తి సూర్యనారాయణ, సీనియర్ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, వాకర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డేవిడ్ ఈ సమావేశానికి అల్పాహారం అందించారు.

అలుపెరగని రాజకీయ శ్రామికుడు మొకర నారాయణరావు

జయంతి వేడుకల్లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

విశాలాంధ్ర - భీమిలి : రాజకీయాలే పరమావదిగా, రాజకీయంతోనే ప్రజా చైతన్యం ఉప్పెనలా అవతరించి, అభివృద్ధికి నాంది పలుకుతుందని ముందే పసిగట్టి యువతకు ఆవిధంగా రాజకీయ ఓనమాలు నేర్పిన రాజకీయ కురువృద్ధులు మొకర నారాయణరావు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. మొకర నారాయణరావు 89వ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల దగ్గర ఉన్న ఆయన నిలువెత్తు విగ్రహానికి భీమిలి జోన్ 3వ వార్డు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన గంటా నూకరాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సమయంలో భీమిలి నియోజకవర్గం నుండి మొట్టమొదటి పార్టీ సభ్యత్వం తీసుకున్న రాజకీయ చాణక్యుడు నారాయణరావు అని అన్నారు. తాను సభ్యత్వం తీసుకోవడమే కాకుండా నాడు, నేడు ఎంతోమంది యువతకు రాజకీయ మార్గదర్శకులుగా ఉండేవారని అన్నారు. పార్టీ పరంగా మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గా, వుడా డైరెక్టర్ గా, భీమిలి మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నో పదవులను పొంది, భీమిలిలో రాజకీయ చైతన్యానికి నాంది పలికారని అన్నారు. నేడు భీమిలి నియోజకవర్గంలో ఇంతలా రాజకీయం ఉందంటే నాడు మొకర వేసిన బీజమని గంటా నూకరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కనకల అప్పలనాయుడు, సంకురుభక్త జోగారావు, అప్పికొండ నూకరాజు, కొక్కిరి అప్పన్న, గండిబోయిన పోలిరాజు, కంచెర్ల కామేష్, అర్ధపాకల గురునాథ్, పైడపల్లి ఎల్లయ్యమ్మ, కుప్పిల గురుమూర్తి, కృష్ణారావు మాస్టర్, శ్రీనివాసరావు మాస్టర్, పైడపల్లి నర్సింగరావు, పిల్లా తాతారావు, బొడ్డు రమేష్, దౌలపల్లి హరీష్, అల్లిపిల్లి టాగూర్, శంకర్, గాదు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.